# నీహారిక

కుమారి భానుశ్రీ

రాత్రి పది గంటలు....

టెర్రస్ మీద చుట్టూ తోరణాల్లా వేలాడుతున్న రంగు రంగుల లైట్లు- డిమ్‌గా - చీకటిని చూసి నవ్వుతున్నాయి, సన్నగా నవ్వులు, స్వీట్‌గా మాటలు- చేతుల్లో - బాటిల్స్, గ్లాసులు - హాట్‌గా, కూల్‌గా- లైట్‌గా వెస్టర్న్ మ్యూజిక్.... ఎట్‌మాస్ఫియర్ క్రియేట్‌చేస్తూ.... ఫారిన్ పెర్‌ఫ్యూమ్స్ - మందిగా, మత్తుగా.... పిట్ట గోడమీద అక్కడ అమర్చిన పూలకుండీల్లో రకరకాల పువ్వులు- ఎదురుగా పిట్టగోడ మీద వాలుగా కూర్చుని గడగడ మాట్లా డుతున్న సుధాకర్ నోటికి నవ్వుతూ కేకు నందిస్తున్న డాక్టర్ లావణ్య! ....

వెచ్చగా నిట్టూర్పు.... వెనక్కి తిరిగి పిట్టగోడనానుకుంది.... ఆమె కళ్లు నిశ్చ లంగా ఎటో చూస్తున్నాయి.... ఆమెవేళ్లు పక్కనున్న లిల్లీలను స్పృశిస్తున్నాయి..., చుట్టూఉన్న శబ్దాలు - ఆమెలో డీప్‌గా పేరు కొంటున్న నిశ్శబ్దాన్ని - కదిలించలేక పోతు న్నాయి, . , దూరంగా హార్బర్‌లో లైట్లు డల్‌గా.,.,

'నీరూ! . . . డాక్టర్ సుధాకర్ - పక్కన మరొకతనితో...,

'నీరూ - ఇతను డాక్టర్. కేప్టెన్. అశోకవర్ధన్ !'

'గ్లాడ్ టు సీయు మిసెస్ సుధాకర్.. వెరీహేపీ వెడ్డింగ్ ఏనివర్సరీ...' పాక్ చెయ్యబడ్డ పెద్ద పూల గుత్తులందించాడు.

'థాంక్యూ, థ్యాంక్సేలాట్ ..

'ఇప్పుడే వస్తాను..' సుధాకర్ మళ్ళీ ఆశబ్దాల్లో కలిసిపోయాడు.

'ఇది మీ థర్డ్ ఏనివర్సరీ అనుకుంటాను...

'అవును...'

'హౌడిడ్యు ఎంజాయ్ దీజ్ త్రీ ఇయర్స్ ?'

ఆమె నవ్వింది... రెండు లిల్లీలను తెంపి వాసన చూస్తోంది...

అతని కింకేం మాట్లాడాలో తోచలేదు

బేరర్ ట్రేలో స్నాక్స్ నోవాకోలా బాటిల్స్ తెచ్చాడు...

నెమ్మదిగా శబ్దాలు దూరమవుతున్నాయి....

రాత్రి పన్నెండు దాటింది.,. టెర్రస్ ఖాళీగా, శూన్యంగా..

డాక్టర్ లావణ్యను డ్రాప్ చేస్తున్న స్కూటర్ శబ్దం దగ్గరవుతుంది... బ్లూ వెలుగులో మెత్తని పరుపుమీద బోర్లాపడి కళ్ళుమూసు కుందామె. బూట్ల చప్పుడు,.. పక్కనే అతను పడుకున్న అలికిడి...

నిముషంపాటు నిశ్శబ్దం,.,

డార్లింగ్... హౌడిడ్యు ఎంజాయ్ దిస్‌డే ?'

జవాబులేదు.

'నీరూ! ..' ఆమె నిటు తిప్పబోయి ఆగిపోయాడు.,. ఆమెకళ్ళు డీప్‌గా పాక్ చెయ్యబడిన పెద్దపూల గుత్తులవైపు చూస్తున్నాయి. .

○ ○ ○

సాయంత్రం ఆరుగంటలు...

సోఫాలో పడుకుని - ఇలియట్ - 'వేస్టలాండ్' - చదువుతోందామె నిర్జీవంగా నిస్సారంగా.,, తనజీవితంలా. ఎంతజడత్వం వాల్యూమ్స్ ఆఫ్ జడత్వం,

గట్టిగా కాలింగ్ బెల్ ....

తలుపుతీసింది.... కేప్టన్ అశోక్...
చేతిలో లిల్లీల గుత్తి.....

' సుధాకర్ - లేరు,..

' లోపలికి రాకూడదా ?... నవ్వుతూ
అడిగాడు.

' ఓహ్ '.... ఎక్స్ట్రీమ్లీ సారీ ! ....
రండి...."

గుత్తి అందిచాడు.... లిల్లీలంటే
తన కిష్టమని ఇతనికెలా తెలుసు !....

' మీకు లిల్లీస్ అంటే చాలయిష్టం
కదూ !... ఆరోజు - చుట్టూ అంతమంది
ఉండగా లిల్లీలతోనే ప్రేమగా మాట్లాడేరు
మీరు.. ఆభాష మరి - నాకర్థం కాక-
మీతో కలవలేక పోయాను... ఇవాళ నేర్పి
స్తారేమో అని- తీసుకొచ్చేను....

నవ్వింది దామె,.. ఫ్లవర్స్ తీసివాజ్లో
పెడుతూ అద్దంలోకి చూసింది... జిడ్డు
మొహం. . నలిగిన చీర....

' ఐదునిమిషాలు . ఇప్పుడే వస్తాను
ఈ పుస్తకాల్లో ఏవైనా చూస్తుండండి...'

పెద్దహాల్ని డైనింగ్ అండ్ డ్రా
యింగ్ రూమ్స్గా విడదీస్తూ రెండు పుస్త
కాల రేక్స్ !...

రికార్డ్ప్లేయర్ ఆన్చేసి వెళ్లింది...
ప్లెజంగ్గా ' లవ్స్టోరీ ' - మ్యూజిక్....
సన్నగా - బాత్రూమ్లోంచి షవర్చప్పుడు...

....ఆరు ఏడు, ఎనిమిది,.. పది
నిమిషాలు ! ... తెల్లటి షిఫాన్ చీరలో
ట్యూబ్లైట్ కాంతిలో - పాలరాతి బొమ్మ
లా మెరిసిపోతూ వచ్చింది,.. చేతిలో ట్రే

' ఏమిటలా చూస్తున్నారు. ?' అతను
చూస్తున్న వైపుకి చూసింది,..

' ఆవీనస్ శిల్పానికి, మీకు తేడా
ఎక్కడుందా అని..,'

ఏంమాట్లాడలేదామె !... కొద్దిగావం
గి టీ కలుపుతోంది, . బుగ్గలపై వాలుగా
పడుతున్న జుంకాల నీడ....

లేచి రికార్డు మార్చి వచ్చింది, ,

' స్నోవైట్ అనాలా, వైట్లిల్లీ
అనాలా అని ఆలోచిస్తున్నాను....' అన్నా
డు అశోక్ టీ సిప్చేస్తూ....

ఇబ్బందిగా చూసిందామె..' నా పేరు – నీహారిక'

'ఈజిట్! అయితే పూలరేకుల మీద మత్తుగా పడుకునే స్వచ్ఛమయిన మంచు బిందువన్నమాట!'

'మీ రేవేవో అనుకుంటున్నారు. నాలో ఏ ప్రత్యేకతా లేదు,,, నేనొక జడ పదార్థాన్ని,.'

'అబ్సర్డ్.. ఈసృష్టిలో జడపదార్థమన్నది ఏదీ లేదు...'

మొహం చిట్లించి చూసిందామె.,.

'మనం - ఇంత స్పిరిట్, మూమెంట్ ఉన్న మనుషులమే ఇలా అనుకుంటే- ఈచెట్లూ, గుట్టలూ, రాళ్లు... ఏమనుకోవాలి?

చిన్నపిల్లాణ్ణి చూసినట్టు చూసిందామె వేస్ట్‌లాండ్ 'ని తిరిగి రాక్‌లో పెడుతూ..

రాధాకృష్ణ, రస్సెల్, విల్‌ద్యురంత్, టాగూర్, చలం, శరత్, . ఇంకా.. ఇంకా.. ఎవరెవరో పేర్లే వినలేదు ఎప్పుడూ వాళ్ల ముందు తనేపాటి!...

'చిప్స్ తీసుకోండి..' చిట్టిబాబు వీణమీద వెస్ట్రర్న్ - స్వీట్‌గా,..

సముద్రంలోంచి లేస్తున్న సూర్యుడు అప్పుడే ప్రయాణాన్ని మొదలు పెట్టిన పడవ - షేడ్‌లా, 'ఈపెయింటింగ్ మీరే వేశారా?'

'అది పెయింటింగ్ కాదు,,,'

దగ్గరకెళ్లి చూశాడు - సన్నగా, ముద్దుగా చేసిన ఎంబ్రాయిడరీ...

'వండర్‌ఫుల్.. మీరు ఎంబ్రాయిడరీస్ చేస్తారన్నమాట!'

'ఇప్పుడు కాదు..'

'పెయింటింగ్స్ అన్నా మ్యూజిక్ అన్నా ఇంటరెస్టుందా?'

'ఒకప్పుడు..'

'ఇప్పుడు... ఇప్పుడు - కూడ!'

కిటికీలోంచి చూస్తున్న తెల్లగులాబీ ఫక్కున నవ్వింది.

'సాయంత్రాలు సాధారణంగా ఏం చేస్తుంటారు?'

' ఎప్పుడయినా బీచ్‌కి వెళ్తుంటాను.. లేకపోతే బాల్కనీలో కూర్చుని బీచ్‌కెళ్లే వాళ్లని చూస్తుంటాను'

జాలిగా చూశాడతను. ' (ఫ్రెండ్స్, పిక్చర్స్, పిక్నిక్స్, పార్టీలు, సరదాలు.... మీరేం అడివిలో ఉండడం లేదుకదా !'

ఆమెలో చిన్నగా ఏవో తెరలు కదులుతున్నాయి. నిశ్చలమయిన నీటిలో సన్నగా లేస్తున్న అలల శబ్దం....

' మూడేళ్లయింది....' ఏటో చూస్తూ అంది.

' ఏమయింది ? '—

ఆమెలేచింది. బెడ్‌రూమ్‌లోకెళ్ళి రెండు నిముషాల్లో వచ్చింది.... చేతిలో రెండు ఆల్బమ్స్....

' ఇవి.......?.... '

' ఇరవై రెండేళ్ల నాజీవితం....'

మొదటి పేజీలో - ఆర్నెల్లపాప.. తెల్లగులాభీలా.... ఫోటోను ఆమెను మార్చి మార్చి చూశాడు.... పేజీల్తోపాటు- ఆమె పెరుగుతోంది..., మారుతోంది- స్కూల్ లైఫ్.... కాలేజి లైఫ్.... యూనివర్శిటీ లైఫ్.... ఏవో-పార్టీలు, ఫంక్షన్లు, పిక్నిక్కులు, నవ్వులు, నడకలు, పరుగులు.... ప్రైజులు, మెడల్స్- స్టేజిమీద ఏక్షన్.... యాక్షన్ లైఫ్.... రకరకాల వ్యక్తులు.... చివరి పేజిలో.... తదేకంగా జూశాడు.... సాయంకాలపు నీరెండలో - కెరటాల్లో - ఒకరాయి మీద కూచుని - కొద్దిగా తలపక్కకు తిప్పి - దిగంతాల్లోకి జూస్తోంది నీహారిక

' అది - నా లాస్ట్ ఫోటోగ్రాఫ్ !

' మరి - మీ పెళ్లివి - ఇంకా ఆ తరవాతవి....'

' ఆయన బీరువాలో ఉన్నాయి '

' చదువయిన వెంటనే - పెళ్లయిపోయిందా ?

' ఊఁ.... అప్పటినించీ.... ఒంటరిగా మిగిలిపోయాను.... '

అతను తటపటాయించాడు....

' సుధాకర్ డైనమిక్ పర్సనాలిటీ యేనే !'

కావచ్చు....కాని డాక్టర్లకి డాక్టర్లే లోకం....'

'కాని సిటీ అంతా డాక్టర్లే కాదే !'

నాకుమాత్రం.... ఎక్కడ చూసినా వాళ్లే !'

కార్నర్‌లో - ఫ్లోరాఫౌంటెన్.. కరెంట్ చేస్తున్న నీళ్ల చప్పుడు....

'ఏదైనా జోక్ చెయ్యలేక పోయారా ?.... కొంతకాలక్షేపానికి !'

'అదీ ట్రై చేశాను.... ఒక్కటీ నచ్చలేదు.... రీసెర్చ్ చెయ్యాలని చాల హై హోప్స్ ఉండేవి.... ప్చ్ ఫలించలేదు.... ఏం చెయ్యాలన్నా - ఎందుకు ?- దేనికి ?.... ఎవరికి ?.... అనిపిస్తుంది.... మెలోడియస్ మ్యూజిక్ వింటుంటే..., టెర్రస్ మీద కూర్చుని పిచ్చిగా, వెన్నెల్లో తడుస్తుంటే... షవర్‌కింద నిలబడి గంటల తరబడి స్నానం చేస్తుంటే.... ఒహ్ !.... పిచ్చిదాన్నయి పోతాను.... కాని.... ఆ ఎమోషన తగ్గే సోర్స్ లేదు.... ఇంత పెద్ద ప్రపంచంలో - నేనొంటరి దాన్ని....'

'మీకు ట్రాజెడీ లంటే ఇష్టమా?

'ఆమెప్రశ్నార్థకంగా చూసింది.

'నీహారికా ! మీరు చాల పెసిమిస్టిక్‌గా ఆలోచిస్తున్నారు... లైఫ్... మట్టి ముద్దయితే - దానికి ఇష్టమయిన ఆకారాన్నివ్వడం.... మనచేతుల్లో ఉంది.'

మీకు తెలీదు.... నాకు జీవితంలో సంతృప్తి అనేది లేదు...'

'జీవితంలో - ప్లెజర్స్‌కి ఒకేవేల్యూ నిచ్చే హై అండ్ బ్రాడ్ మెంటాలిటీ అనుకున్నాను మిమ్మల్ని చూసి...'

దెబ్బతిన్నట్టు చూసింది నీహారిక... గుండెలో ఏదో అలజడి....

'అశోక్... మీరు.... మీరు.... అసలు నాగురించి మీకేం తెలుసు ?... ఏవో జనరల్ స్టేట్‌మెంట్స్ ... ఎక్కడో చదివిన మాటలు.... నాకు ఎప్లైచేస్తున్నారు..' కాస్త గట్టిగా అంది....

'అతను పుస్తకాల రేక్ వైపుచూసి నవ్వాడు... ఇన్ని పుస్తకాలు చదువుతున్నారు... ఇంతమంది అథర్స్ - భావాలను పంచుకుంటున్నారు... ఇంకా ఒంటరితనమేనా మీకు !... సుధాకర్ - రకరకాల పార్టీలు ఎరేంజ్ చేస్తున్నాడు, తీసికెళ్తు

న్నాడు - ఫ్రెండ్స్‌ని పరిచయం చేస్తున్నాడు.... మీకెక్కావలసినంత స్వేచ్ఛనిచ్చాడు... ఇరవై నాలుగ్గంటలూ - నాలుగ్గోడల మధ్య మగ్గిపో మన్నాడా ?.... విశాఖపట్నం - చిన్న పల్లెటూరు కాదే !.... ఇన్నిలక్షల జనాభాలో - ఒక్కరైనా మీకు నచ్చిన వారు కనబల్లేదా ?....

'ఆమెలో రక్తం పరుగులు పెడుతుంది.... ఆలోచనలు ఒళ్లువిరుచుకుంటున్నాయి భావాల్లో.... ఏదో చలనం...

' పెళ్లి - లైఫ్‌లో - భయంకరమయిన మలుపుకాదు.... చిన్న ఒంపు అంతే ! కొంత ఛేంజ్ ఉంటుంది.... దాన్ని అంత పెద్ద భూతద్దంలోంచి చూస్తూ.. ఎక్కడలేని కాంప్లికేషన్స్ క్రియేట్ చేసుకుంటున్నారు.. మీకు డాక్టర్స్ అంటే మంచి అభిప్రాయం లేదు.... విశాఖ అంటే ఇష్టంలేదులా ఉంది ఘాంతో - అర్థంలేని కసిని పెంచుకుని - మీ స్ప్రపంచాన్ని ఈనాలుగ్గోడల మధ్యే సృష్టించుకుని, మిమ్మల్ని మీరు బంధించుకుని ఉక్కిరి బిక్కిరయి, నిరాశపడిపోతున్నారు.. ఆనిరాశలో అర్థంలేని కాంప్లెక్స్‌లో - మీ ఆదార్శాలు, ఆశయాలు మరుగున పడిపోతున్నాయి ప్రతి చిన్నవిషయానికి తను సహకరించ లేదనుకోవడం - ఫూలిష్‌నెస్. ఐనోహిమ్ సిన్స్‌మైఛైల్డ్‌హుడ్.... ఒక్కసారి మీరు బయటికి రండి. మీక్కావలసిన ప్రపంచం కనిపిస్తుంది.... ఈ మూడేళ్లను మర్చిపోండి....'

ఆ ఎనాలిసిస్ ఆమె భరించలేకపోతూంది,

' మిస్టర్ అశోక్, యువార్ ఎక్సీడింగ్ యువర్ లిమిట్స్ !.... నన్ను కమాండ్ చెయ్యాలని చూస్తున్నారు.... ఐ కాంట్ టాలరేట్ ఇట్.... బిహేవ్ యువర్‌సెల్ఫ్ !' తీవ్రంగా అంది....

అతను నవ్వాడు.... 'మొత్తానికి ఆడపిల్లనిపించుకున్నారు నీహారికా ? నా మాటల్లో ఎక్కడయినా కమేండ్ ఉందా ?

ఆమె కోపంగా చూసింది. టీపాయ్ మీంచి ఒక కప్పు తీసుకుంది— వెంటనే అతను ఆమె చెయ్యిపట్టుకుని ఆపాడు.... అనవసరంగా కప్పులు బద్దలుకొట్టకండి అవేంచేశాయి....'

నీహారిక ఏంమాట్లాడ లేదు.... నిర్లక్ష్యంగా చూసి లేవబోయింది....

'ఒక్కవిషయం - ఆలోచించండి... మీరు- సుధాకర్‌తో ఎంతవరకు కోపరేట్ చేస్తున్నారు!'

'నాకా - అవకాశం అవసరంకూడ లేవు.... హి ఈజ్ ఎడాక్టర్....,

'బట్ హి ఈజ్ - ఆల్సో - ఎమేన్ ఎనీవే - తొమ్మిది దాటింది.... వస్తాను. గుడ్‌నైట్....'

మెట్లు దిగుతున్న చప్పుడు.... ఒక్క క్షణం ఆమెకేం అర్థంకాలేదు.. గబగబా బాల్కనీలో కొచ్చి చూసింది. అప్పుడే వంద గజాలదూరం వెళ్లిపోయింది జావా,..

ఎంత అహం.. మొదటి పరిచయంలోనే - నన్నింత ఎనలైజ్... చెయ్యడం ఎంతధైర్యం!!!..,

ఎంత ధైర్యం! .... ఎంత ధైర్యం! ధైర్యం '.... ధైర్యం!.... ధైర్యమే జీవితాన్ని నడిపిస్తుంది!.... భావాలు పోటీపడుతున్న లైట్‌హౌస్ కాంతిలో- చిన్నగా మెరుస్తున్న చెమట బిందువులు ....

లోపలికొచ్చింది నీహారిక .... నిశ్శబ్దం .... మళ్లీ .... అంతవరకు ఉన్న సందడి - ఆలజడి - వెళ్లిపోయాయి. ఓహ్!... బెడ్‌రూమ్‌లో కొచ్చింది.:.. లైట్ బ్లు తెరలు అల్లరిగా కదులుతున్నాయి. బ్లు లైట్ వెలుగులో - మెత్తగా - వెడల్పుగా - బెడ్‌మీద అడ్డంగా - బోర్లాపడింది .... యూ బ్లడీ గాల్.... ఇదంతా నీ తప్పు.... అతనికా ఛాన్సిచ్చింది నువ్వుకాదూ.... రెస్ట్‌లెస్‌గా తలఅటూ ఇటు కదిల్చి సూటిగా తలగడలోకి దూర్చింది నీహారిక '.... .

● ○ ●

వారం రోజులు ...

అశోక్.... అశోక్.... అశోక్.... ఒకసారి తనలో చలనం కలిగించి ఎక్కడికి పోయాడు ?.... ఏమైపోయాడు !.... వాటే నెనర్జిటిక్ అండ్ డైనమిక్ పర్సనాలిటీ!...' వాజ్‌లో- వారం రోజుల కిందటి లిల్లీస్.... అద్దంలో తనరూపం . . ఫ్రెష్‌గా స్వచ్ఛమయిన మంచు బిందువులా....

'మనసున మల్లెల మాలలూగెనే... హాయిగా న వ్వు కు ం ది... వాల్యూమ్ హెచ్చించింది.-

ఫ్లోరాఫౌంటెన్ నీటి చప్పుడు....

నీహారికా !.... నీహారికా !.... నీహారికా !
హాస్పిటల్ !...

నల్లటి సముద్రంలో ఉండుండి లైట్‌హౌస్ మెరుపులు....

వాటే మేన్లీమేన్ యువార్ అశోక్ ఆర్యూ కమింగ్ నౌ ? !...

సర్దిందే మళ్ళీ సర్దుతూ... ఉత్సాహంగా ఇల్లంతా తిరుగుతోంది నీహారిక !
'పియాకా ఘర్ హై మై రానీహూఁ - మై రానీహూఁ ఘర్ కే...'

కాల్లింగ్ బెల్ : ట్యూనీగా... అశోక్.. అశోక్... ముందు సారీచెప్పాలా !. థాంక్స్ చెప్పాలా !''.

సముద్రంలో - పెద్దగాలేచిన అల - కొండరాయిని తగిలి - బద్దలయింది. నిరాశ అతనివైపు చూసి లోపలి కొచ్చింది ,

మాట్లాడకుండా - టై విప్పి పక్కన పడేసి - బెడ్‌మీద అడ్డంగా, అలసటగా వెనక్కి వాలేడు సుధాకర్ !..

అరగంటయింది కిటికీలోంచి రివ్వున వీస్తోంది చల్లటిగాలి - మత్తుగా అటూ ఇటూ కదిలాడు కచెన్‌లోంచి ఏవోమసాలా వాసనలు.. చిన్న గిన్నెల చప్పుడు...

కాలం కదుల్తోంది మత్తుగా...

'ఇంకా భోజనం చెయ్యలేదా ?'

ఏదో ఆలోచిస్తున్న - నీహారిక తలెత్తి చూసింది.. నైట్‌కోట్‌బెల్ట్ బిగించుకుంటూ ఎదురుగా వచ్చి నిలబడ్డాడు సుధాకర్...

'సారీ ! అనుకోకుండా ఇవాళ నా భోజనం అయిపోయింది.' నొచ్చుకుంటూ అన్నాడు.. 'ఫోన్ చెయ్యాలన్నా టైమ్‌లేకపోయింది ,, నీకు కంపెనీగా కూర్చుంటాను

ఆమె లేచింది.., గిన్నెలన్నీ కిచెన్‌లో సర్దేసి . టేబిల్ క్లీన్ చేసింది ., డ్రెస్ మార్చుకుని ఒక పక్కకు తిరిగి పడుకుంది.

నిశ్శబ్దం .. మౌనం .. ప్రేమగా చేతులు కలుపుకుంటున్నాయి.

మెల్లగా పక్కకు వత్తిగిలి చూసింది ,. అలసటగా నిద్రపోతున్నాడు సుధాకర్ ., మెల్లగా అతనిమీదకి వంగింది .. మొహానికి దగ్గరగా .. ఇంకా.... దగ్గరగా....

ట్రింగ్.... ట్రింగ్.... ట్రింగ్...'

నిట్టూర్చింది.. . వెల్లకిలా పడుకుంది

మళ్లీ ఫోన్.... అల్లరిగా....

అందుకుంది... డాక్టర్ లావణ్య గొంతు.... ఏదో చెప్తోంది.... అర్థం కావడం లేదు.... ఫోన్ పెట్టేసింది....

● ○ ●

మరో వారం రోజులు....

మళ్లీ అదే లైఫ్.... మొనాటనస్ లైఫ్.... డెడ్ లైఫ్.... ఆమెలోని చైతన్యం.. ముడుచుకుని, ముడుచుకుని.... ముద్దయిపోయింది.... బాల్కనీలో కూర్చుని చూస్తోంది నీహారిక.... బీచ్‌లో మనుషులు - బొమ్మల్లా, నీడల్లా - దూరంగా - ఒంటరిగా, నిశ్శబ్దంగా నించున్న షిప్పు.... చుట్టూ చీకటి.., చీకట్లోకి చూస్తోంది.... చీకట్లో దేనినో వెతుకుతోంది.... కోట్ల మైళ్లీ దూరంలో నక్షత్రాలు.... తన ఆశయాల్లా, ఆదర్శాల్లా. గ్రహాలు, నక్షత్రాలు- గోళాలు, మోషన్, లైఫ్.... ప్రపంచం, సృష్టి.... అబ్సర్డ్ .. అంతా అబ్సర్డ్.... మీనింగ్‌లెస్.. అశోక్ . యువారె.. యుఆరే,.. స్వీట్ నాన్సెన్స్ !.,.

ఫోన్.... .... .... ....

లేచింది....

'నీరూ. పావుగంటలో వస్తున్నాను రడీగా ఉండు ఒక ఫ్రెండింటికి వెళ్లాలి'

ఆమె అవుననలేదు .. కాదనలేదు .. ఫోన్ పెట్టేసింది..

పావుగంట తరవాత., మాట్లాడకుండా అతన్ననుసరించింది..

అప్‌లెండ్స్‌లో ఒక యింటి ముందాగింది స్కూటర్...

'యూ... బ్లడీ డాక్టర్., ఇంత లేటా మరీను...' ఎవరు ?.. ఎవరిదా వాయిస్ ?..' ఆమె హార్ట్‌బీట్ ఎక్కువయింది... గుండెలో ఏదో కదలిక... అశోక్ అశోక్ ,..

'ఆర్మీ డాక్టర్‌ను కాదు కదోయ్ నేను.,, ఇవాళ స్పెషల్ కేసొకటుంది... వెళ్లాలిప్పుడు. . ఒక గంటలో వచ్చి నీరూని పికప్ చేసుకుంటాను

'ఏం మనిషివిరా ?.. సరే కాస్త తొందరగా రా !...

సుధాకర్ వెళ్లిపోయాడు., 'ఆం ఇప్పుడు చెప్పండి మిసెస్ సుధాకర్ గారూ..

నన్నలాపిలకవండి.... నాకో పే రుండిగా !' ఎక్సైటింగ్‌గా ఉందామెకు.

నవ్వాడతను.... 'ఈజిట్!.... కో పం పోయిందా ?'

పూలజల్లు కురుస్తున్నంత హాయిగా నవ్వింది ఆమె !.... 'మళ్ళీ రాలేదేం....'

'భయం వేసింది....' కొంటెగా అన్నాడు....

'మళ్ళీ నవ్వు.... రకరకాల వరి మళాలు వెదజల్లుతూ....

'పోనీ - మీరు రావొచ్చుగా....'

'నాకు తెలిస్తేనా మీ ఎడ్రసు మీ గురించి అసలు ఏమైనా చెప్పేరా మీరు ?'

'మీరడిగారా ఏమైనా ?....'

మాట్లాడలేదామె....

ఒక కార్నర్‌లో ఎక్వేరియమ్.. రంగు రంగుల చేపలు.... బిజీగా తిరిగే స్తున్నాయి... ఫాస్ట్‌మూమెంట్.... ఎంతో ఇంట్రస్టింగ్‌గాఉంది.... గోడలకి లైట్‌బ్లు కలర్ డిస్టెంపర్ మీద - మేచింగ్‌గా రెండు పెయింటింగ్స్... మంచుకొండలు, స్లోప్స్ పొడవైన చెట్లు - సముద్రవొడ్డు, దూరంగా ఒకరికొకరు అనుకుని నడుస్తున్న జంట....

'ఇవి.... ?'

'ఎంబ్రాయిడరీన్ కాదు....

చురుగ్గాచూసిందతన్ని.... నవ్వింది స్వచ్ఛంగా....

పక్కకి వంగి టేప్ రికార్డర్ ఆన్ చేశాడు అశోక్....

'యేరాత్ యేచాందినీ ఫిర్ కహాం సున్‌జా దిల్‌కి దాస్తాన్.... బ్యూటిఫుల్ ఆమె వెన్నెల్లో తడుస్తోంది.... అమృతంలో కరిగిపోతూంది.

టీ...

'మీకు బుక్స్ ఇంట్రస్ట్ లేనట్టుంది టీసిప్ చేస్తోంది

'ఏదో లైట్‌గా....' చిన్నబుక్ షెల్ఫ్... ఇంగ్లీషు, అమెరికన్, రష్యన్

'ఇండియన్స్ ఎవరూ కనిపించరేం?

'ఇంక బాగులేదు మరి'

'మాతృద్రోహం....'

'ఎంత పెద్ద మాటవాడేశారు.... నేను ఎడ్వంచరస్ స్టోరీస్, లవ్‌స్టోరీస్ లైక్ చేస్తాను...' అంతే !... అయినా మన లైఫ్ కన్నా - ఎవరో, ఏదో రాసింది నాకంతగొప్పగా అనిపించవు...'

ఎడ్మైరింగ్‌గా చూసింది నీహారిక

'దిల్ కా భవర్ కరే పుకార్. ..ప్యార్‌కారాగ్ సునో....' ప్యార్‌కారాగ్ సునోరే

'రండి.... ఇల్లాంతా చూద్దురు గాని....'

బెడ్‌రూమ్.... నీట్‌గా డిసెంట్‌గా రెండువైపుల గోడలకి పెద్దసైజు - అందమయిన పెయింటింగ్స్.... దూరంగా మంచుకొండలు, పొడవుగా పైన్‌చెట్లు - ఒకచెట్టు నానుకుని చేతిలో పువ్వువైపు నవ్వుతూ చూస్తున్న అందమయిన అమ్మాయి, .

వెన్నెల కాంతిలో - వెండిముదలా మెరిసిపోతూ ఒకరాయిమీద కూర్చున్న ఆదె అమ్మాయి....

'ఎలా ఉన్నాయి ?...

'సింప్లీమార్వెలస్..మీరు వేసినవేనా

నవ్వుతూ, కళ్లతోనే జవాబు చెప్పాడు

పెయింటింగ్స్‌లోనే ఇంత లైఫ్ ఇంక అసలు లైఫ్‌లో.. ఇంతకీ ఆ అమ్మాయి...?

'ఈ అమ్మాయి .. మిస్‌లిండా.. నాప్రాణంలో ప్రాణంగా కలిసిపోయిన అమాయకమయిన దానిమ్మ మొగ్గ..'

'ఇప్పుడక్కడుంది ?... ఇంట్రెస్టింగ్‌గా అంది.

బెడ్‌మీద కూర్చుంది నీహారిక .. బీరువా తెరిచి ఆల్బమ్ తెచ్చి పక్కనే కూర్చున్నాడు అశోక్..

'మెడిసిన్ అయిన వెంటనే ఆర్మీలోకి వెళ్లిపోయాను నేను.. ఐదేళ్లలో ఏభైయేళ్ల జీవితాన్ననుభవించేను..'

పేజీలు తిప్పుతున్నాడు... అశోక్ ఆర్మీ(డెస్‌లో హుందాగా... పొడవయిన చెట్లు, స్లోప్స్, మంచుకొండలు, స్లెడ్జీలు రోప్‌వేస్...అందంగా అమాయకంగా లిండా

' కొన్నాళ్లు మౌంటనీరింగ్‌లో ఉన్నాను... నేపాలీ నాన్నకి, జపానీ అమ్మకి పుట్టిన ఇండియన్ లిండా... స్వేచ్ఛగా, స్వచ్ఛంగా ఎప్పుడూ నవ్వుతూ ఉండేది... నన్ను నవ్వించేది, కవ్వించేది పోట్లాడేది... స్నేహితురాలిలా, సేదదీర్చేది... ప్రియురాలిగా... నా అణువణువు నిండిపోయింది... ప్రతిరక్తపు బొట్టులోనూ కలిసిపోయింది. గుండె ఎప్పుడు లిండా శబ్దంతోనే కొట్టుకునేది... తన సాన్నిహిత్యంలో రాత్రి పగలు భేదమే తెలిసేదికాదు..'

ఆగాడు. ' కౌన్ ఆయా.. మేరే మన్‌కే ద్వారే. పాయల్ కీ ఝుణ ఝాంకారియా'

' తరవాత నాకు పంజాబ్‌లో పోస్టింగ్ వచ్చింది... ఫామిలీ స్టేషన్స్, క్వార్టర్స్ నాకు దొరకడం కష్టం కాబట్టి కొన్నాళ్లు లిండా దూరంగా ఉండవలసి వచ్చింది..'

' మరి.

అందరం - శాశ్వతంగా దూరమయిపోవడమే అని తెలిస్తే - లిండాని ఎలాగయినా నాతో తీసి కెళ్లిపోయేవాడిని...' అతని కళ్లలో - నీలి నీడలు...

' ఏమయింది - మరో పెళ్లి చేసుకుందా ?'

' నాన్సెన్స్ - మరో పెళ్లా !.... నా బాబుని కనలేక - కని బాబుతోసహా పైలోకంలో నాకోసం వెయిట్ చేస్తోంది..'

' ఈజిట్ !... ఆమెకేమనాలో తోచలేదు.... ఆఖరి ఫోటో.... అశోక్ చేతుల్లో... హాయిగా నవ్వుతున్న లిండా.... లైవ్లీగా .. లవ్లీగా....

మౌనంగా కూర్చుంది నీహారిక....

' అరె.... ఇదేమిటి.... మీరేషికి ఆలోచించేస్తున్నారు ?.... ఏ దే వ దా సో. మజ్నూవో అయిపోలేదేం - అనా ?...'

' ఛ... ఛ.... అదేంకాదు....అయినా.... మీరెంత లైవ్లీగా ఉండగలుగుతున్నారు,

' సింపుల్... వైఫంతా... లిండాయే అనుకోలేదు నేను.... నాజీవితంలో ఒక

ముఖ్యమయిన భాగం ఆమె.... స్వీట్ మెమొరీ.... లైఫ్‌లో.... ప్రతినిమిషం.... ఏవో అనుభూతులతో అనుభవాలతో గడవాలి.

'సౌసాల్ పహలే.... ముజేతుమ్‌సే ప్యార్ థా.... ఆజ్ భీ హై.... ఔర్ ... కల్ భీ రహేగా....'

'బతికినన్నాళ్లు - ప్రతిక్షణం - జీవించాలి.... ఏవో మెట్టవేదాంతాలతో.... అర్థంకాని ఆలోచనతో.... ఖూనీచేసుకోవడం,.. స్టుపిడిటీ ....

'ఆమె లేచింది.... అరె.... మీరు సితార్ వాయిస్తారా ?'

'అవును... లిండా బలవంతం మీద.... తనకి ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్ చాల ఇష్టం.'

'ఐ రియల్లీ ఫీల్ జలసఫ్ హర్!

నవ్వేడు అశోక్... డ్రాయింగ్ రూమ్‌లోకొచ్చేరు....

రంగు టేబుల్‌మీద అన్నీ సర్దుతున్నాడు....

పది దాటుతోంది.... సుధాకర్‌కి ఫోన్ చేశాడు అశోక్....

విపంచి సోలో

(4వ పేజీ తరువాయి)

పిక్చర్‌లా పత్రికా ప్రచురణ చాలా ఖర్చుతోకూడిన పని అయిపోయింది. ఈ మసాలాలు గుప్పించడంలో అసలు ప్రయోజనం దెబ్బతింటున్న సంగతి ఆంధ్రపాఠకులకు అవగతమే !

ఇవన్నీ తెలిసి మేం విపంచిని ప్రారంభించడంలో వుద్దేశం ఉడుతాభక్తిగా మేం చెయ్యాలనుకున్న 'సేవ' చెయ్యడానికి ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుండి సమర్థులైన రచయితలకు కొదవ లేకపోయినా పత్రికలకు వున్న కొరత తీర్చడానికీ. నిజానికి యీ ప్రాంతం అభిలాషను దేశానికి తెలుపడానికి యిక్కడనుండి ఒక మంచి పత్రిక వెలువరించాలని లోగడ ఎందరో కృషిగావించారు.

అటువంటి కృషిలో భాగమే మీ అభిమానాన్ని చూరగొన్న 'సుధ' 'కోమలి' పత్రికలు. ఇప్పుడు విపంచిని మీచేతుల్లో పెడుతున్నాం. దీని భవిష్యత్తు మీ ఆదరాభిమానాలేనని మరోసారిచెప్పాలా ?

★

నాన్‌స్టాప్‌గా, బిజీగా, ఎవరితోనూ సంబంధం లేనట్టు తిరుగుతున్న చేపల్ని చూస్తోంది నీహారిక....

'వాడు మరోగంట దాకా రా లేడు.... మీకిష్టమయితే ఉండమన్నాడు., లేకపోతే నేను డ్రాప్‌చేస్తాను....'

చేపల్లా కదిలాయి ఆమె ఆలోచనలు

'సరే.... డ్రాప్‌చెయ్యండి....'

'ఉండండి.... ముందు భోంచె య్యాలి..., నాకు చాల ఆకలిగాఉంది....

'చలో దిల్ దార్ చలో.... చాంద్ కీ పార్ చలో ... మైన్‌తయ్యార్ చలో.

'బ్యూటిఫుల్ కలక్షన్స్... ఎడ్మై రింగ్‌గా చూసింది నీహారిక....

డిన్నర్... కాలం కదుల్తోంది....

'లిండా బతికిఉంటే.. మీరామె ను ఇక్కడికి తెచ్చేవారా ?....'

అదోలా చూచాడతను.. 'వై నాట్? మరింకెక్కడుంటుంది !.... బై ఆల్ మీన్స్ షి ఈజ్ మై బెటర్ హాఫ్....!....'

'ఇప్పుడు.... మీఫ్యూచర్ మాటే మిటి ? ...'

'ఏముంది మళ్లీ ఎక్స్టెన్షన్‌కి ఎప్లై చేశాను... కొన్ని కంపెనీల్లో కూడ చేశాను...'

'అదికాదు.... మరి మీరు పెళ్లి చేసుకోరా ?'

'చేసుకుంటాను... మరో లిండా దొరికిన్నాడు..'

'ఎక్కడయినా కనిపించిందా ?' ఆతృతగా అడిగింది

'నవ్వుతూ తలూపాడు.... అడ్డంగా మాట్లాడలేదు నీహారిక....

మెహదీహసన్ ఘజల్స్.... మెలో డియస్‌గా వినిపిస్తున్నాయి....

'సో.... హౌడిడ్‌యు లైక్ దిస్ ఈవెనింగ్ ?...'

'సూపర్బ్!.... మీ పరిచయం.. నిజంగా నా అదృష్టం..

జావా బయటికి తీశాడు అశోక్.

అర్ధరాత్రి ఒంటిగంట..

అలసటగా బెడ్‌మీద వాలిపోయాడు సుధాకర్.... ఆమెలో ఆలోచనలు చకచకా కదుల్తున్నాయి.... రక్తం ఉత్సాహంగా పరుగెడుతూంది...

'ఏమిటీ మొండితనం !.... ఎందు కు నన్నో పెద్ద అపరాధిని చేస్తున్నావు ?' బలవంతంగా తనవైపు తిప్పుకున్నాడు'...

అతని కళ్లలో లాలన..

'యు ఆర్ నాటే కిడ్.. కాంట్యూ అండర్‌స్టాండ్ మీ' నెమ్మదిగా నిస్త్రాణగా అన్నాడు....

ఒక్కక్షణం - అతని కళ్లల్లోకి డీప్ గా చూసి.... అతని మెడచుట్టూ చేతులు వేసి.... గుండెల్లోకి మొహం దూర్చింది నీహారిక !...'